# అందని సిగ

"హెలో!"

"హెలో" నవ్వుతూ పలికింది సునీత.

సునీతని చూస్తే ఎవరికైనా హెలో అనాలన్పిస్తుంది.

మరి సుధీర్ కనిపించడంలో విశేషం విచిత్రం వింతల్లో్న.

"ఏంటిలా బయల్దేరావు?" అన్నాడు మాట కలుపుతూ.

"షాపింగ్ కని " అంది మర్యాదకి.

"ఐసీ ఐ గాట్ నో వర్క్. నౌ. హౌ ఎబౌట్ మేకింగ్ ఎ మూవ్ వాకింగ్ ఎటాక్" లీడ్ తీసుకుని ముందుకు నడిచాడు. వాకింగ్ ఎటాక్!

"బాగా చదువుతున్నారనుకుంటా!" మళ్ళీ తనే అడిగాడు.

"సో. సో."

షాప్‌లోకి నడిచాడు.

తను ఏవో ఫ్యాన్సీ సామాన్లు కొంటోంది.

సునీత సామాన్లవైపు సుదీర్ఘంగ చూస్తోంది.

సుధీర్ సునీత వైపు సుదీర్ఘంగ చూస్తున్నాడు.

ఆమె దృక్కులు స్టెపిన్ స్టెపౌట్!

అతడి చూపులు అప్ ఎండ్ డౌన్ ఆన్ ఎండ్ ఆన్!

బయటకు నడుస్తూంటే,

"ఇట్ సీమ్స్ యూ ఆర్ టూ ప్రెట్టీ టుడే."

"థాంక్స్."

"హవెబౌట్ హావింగే కప్ ఆఫ్ కాఫీ ఎండ్ ఎ సిప్ ఆఫ్ గాసిప్" ఏడింగ్ ఎస్ టు మైల్స్!

"నో థాంక్స్!"

"రియల్లీ యూ ఆర్ ఫెంటాస్టిక్ ఇన్ దిస్ శారీ!"

"థాంక్యూ థాంక్యూ! మీకేం పన్లేదా?"

"నో నో! ఒకె సీ యూ!"

"డామ్ డర్టీ డేమ్ నో. బిచ్! తనే అందమైన దాన్ననుకుంటుంది. వ్వాట్ డస్ షి గాట్ ఎక్సెప్ట్ నథింగ్ నథింగ్ "

—మెడికో శ్యామ్

---

మరేమో నువ్వింందాక చెప్పిన కథలో ఆ అమ్మాయి రాక్షసుడినించి తప్పించుకు పారిపోతుందా? లేకపోతే వాడి చేతుల్లో చచ్చిపోతుందా? " రేపటివరకూ తెల్సుకోకుండా ఆగలేని ఆతృత వాడిది.

తను చెప్పిన పిచ్చికథ వాడి మనసుని అంతగా ఆలోచనతో ఇబ్బంది పెట్టినందుకు నొచ్చుకుంది అరుంధతి.

ఏదో ఒకటి ఇప్పుడు వాడికి జవాబు చెప్పాలి.

చచ్చిపోతుందని చెప్తే ఆ చిన్నారి మనసు విలవిల్లాడిపోతుందేమో? అదే ఆలోచిస్తూ . ఇంక నిద్రపోతాడో లేదో కూడా వెట్టి పిల్లాడు.

తప్పించుకుని పారిపోయి సుఖంగా వుందంటే తృప్తిగా వుంటుంది వాడి మనసుకి.

అప్రయత్నంగా వెంటనే అనేసింది అరుంధతి "ఆ రాక్షసుడి గుహలోంచి తప్పించుకుని పారిపోయి సుఖంగా బ్రతుకుతుందామ్మాయి. నీ సందేహం తీరిందిగా. ఇంక పడుకో "

రవి కళ్ళల్లో మెరుపు అరుంధతి కళ్ళ పడలేదు ఆ చీకట్లో-అంతలో వీధి తలుపు చప్పుడైంది.

"అదుగో నాన్నగారు వచ్చేశారు " అంటూనే లేచి వెళ్ళి తలుపు తీసింది.